# పరిష్కారం

చింతచెట్టు ఆకులను దూసుకొని అనసూయ ముద్దుమొహాన్ని వేయి కళ్ళతో చూస్తున్నాడు ఉదయ భాస్కరుడు. పశువుల కొట్టానికి ఎదురుగా వసారాలో ఓ మూల కూర్చొని గడ్డిమేసే ఆవులను, పాలకోసం తహ తహ లాడి పొయ్యే దూడలను చూస్తూంది అనసూయ. తొట్టెలో కుడితితాగుతూ మధ్య మధ్య తలపైకెత్తి అనసూయను తీక్షణంగా చూస్తూందొక గేదె. అనసూయ మొహం చాలా గంభీరంగా వుంది. కళ్ళు కొంచెం వుబ్బేయి. నొక్కులు నొక్కుల తలవెంట్రుకలు గజిబిజిగా పైకి లేగి చంద్రబింబంలాంటి మొహానికి మరింత శోభనిస్తున్నాయి. లేడికళ్ళను గూడా తలదన్నే చక్కని కళ్ళలో జీవకళ క్షీణించిపోయింది. కనురెప్పలు బరువెక్కి క్రిందికి వాలుతూ కంటి అందాన్ని మరుగుపరుస్తున్నాయి. ఆమె చూపుల్లో ఏభావమూ గోచరించటంలేదు.

ఆమె కూర్చున్నచోటునుంచి వాళ్ళ వూరి చెరువుకట్ట, దానిక్రింద తాటితోపులు, మామిడితోపులు బాగా కనుపిస్తాయి. కట్టమీదుగా నాగేళ్ళు భుజానపెట్టుకొని చుట్ట కాల్చుకుంటూ రైతులు పొలానికి వెళ్తున్నారు. చెట్లమీదుగా ఆకాశంలో ఎగిరే రంగు రంగుల పక్షులు, దూరాన పనిచేసే ఏతం, అన్నిటికి మెరుగులు దిద్దే సూర్యోదయారుణ కాంతులు...యింత రమణీయమైన ప్రకృతి ఆమె హృదయాన్ని ఏవిధంగానూ ఆకర్షించలేకపోతోంది.

పాలుతాగే ప్రయత్నంలో తోకలు పైకెత్తుకొని పొదుగులను కుమ్ముతున్నాయి ఆవుదూడలు. ఇంతలో దూడలను లాగి కట్టేసి పాలు పితక నారంభించాడు పనివాడు. మళ్ళీ పాలకు వదిలేవరకు దూడలు పడే అవస్థ చూస్తూంటే అనసూయకు చాలా జాలికలిగింది.. దూడలు పాలుతాగడం పూర్తయేసరికి పశువులు కాసేవాడొచ్చి ఆవులను విప్పుకోపోవడానికి ముందుగా, ఆవులను దూడలను వేరుచేసి, ఆవులను తోలుకోపొయ్యాడు. ఆవులు పొలానికి వెళ్తూంటే ఏమీ చెయ్యలేక 'అంబా' అని అరుస్తూ తరలిపొయ్యే తల్లులమీదికి నిస్సహాయ దృక్కులు ప్రసరించే దూడలని చూచి అనసూయ కళ్ళు చెరువులైనాయి. ఆమె హృదయం తరుక్కుపోయింది. ఒక్క నిట్టూర్పు విడిచింది. ఈ ప్రపంచంలో సుఖానికన్నా కష్టమే అధికమనిపించిందామెకు.

ఒంటరిగా వసారాలో కూర్చోడంవల్ల ఆమె మనస్సుకేమీ విశ్రాంతి కలగటం లేదు. ఎవరైనా దగ్గరుండి మాట్లాడుతూంటే కాస్త ఉపశాంతిగావుండేది. కాని బంధువులందరూ యింట్లో హడావిడి పడుతున్నారు. కొందరేమో అక్కడక్కడా గుంపులుచేరి అంతుపంతులేకుండా గుసగుసలాడుతున్నారు. ఎప్పుడైనా ఒకొక్క మాట అనసూయ చెవిలో పడుతూంది...

వచ్చిన బంధుజాలంలో ఎక్కువమంది తన పుట్టింటివాళ్ళే. వాళ్ళందరూ తన కాపులు...మరి యీ రహస్యాలేమిటి?... ఈ మంత్రాలు, తంత్రాలు ఏమిటి? కాస్త ఓపిక పడితే ఏం?...వీళ్ళందరు యింతదూరం వచ్చింది రహస్యాలు మాట్లాడుకోడానికి, చర్చలు జరుపుకోడానికేనా?.. పోనీ యింతవరకు తనతో ఒక్క విషయమైనా ప్రస్తావించారా?... అదిలేక పోగా ఎవరంతట వారే తన సమస్యలనుగురించి తీర్మానాలు చేస్తున్నారు. తాను వాళ్ళమాట కెదురాడలేనన్నే ధైర్యమేగా దీనికంతటికీ కారణం...ఈ యింటి కొచ్చినప్పటినుంచీ తన చేతి కడ్డమంటూ లేదు.. ఇప్పుడు వీళ్ళందరు తన నొక లెక్కింద కట్టడంలేదు...వీటన్నిటకి యిప్పటి పరిస్థితులే కారణం...అయినా తన పుట్టింటి వాళ్ళ పద్ధతులేమీ బాగా లేవు. వాళ్ళ ఆలోచనలకు సమయం సందర్భం బొత్తిగా కనిపించడంలేదు...ఈ విధంగా చీకాకు పడుతూనే కొరుగు పరుచుకొని అనసూయ పడుకుంది.

అనసూయ పుట్టింటివాళ్ళు ఏమంత వున్నవాళ్ళు కారు. వాళ్ళకున్నదల్లా ఒక పూరిల్లు, కొద్దిగా పశువులు, మూడెకరాల మాగాణి, అర ఎకరా మిరపతోట.

అనసూయకు యిద్దరు అన్నలు, ఒక చెల్లెలు వున్నారు. వాళ్ళు స్వంత సేద్యం పెట్టుకొని కాలం వెళ్ళదీస్తున్నారు. అనసూయ తండ్రికి ఆవూరి పెద్ద ఆసామీ అయిన నరసారెడ్డి ప్రాపు చాలా వుంది. రెడ్డిగారింట్లో అతడు లెఖలు రాస్తూంటాడు. అందుకుగాను, సంవత్సరానికి అర పుట్టి వడ్లు, ప్రతినిత్యం, కూర, నార, పాలు, పెరుగు యింటికి పంపిస్తూంటారు. అసలు ఆవూళ్ళో రెడ్డిగారి సహాయం కొస్తోకూస్తో ఆపేక్షించని వాళ్ళు, పొందనివాళ్ళు లేనే లేరు. మొదటినుంచి వీరిమీద రెడ్డిగారికి మంచి అభిమానం.

అనసూయను అగ్రహారం మునసబు కిచ్చి చేశారు. వారిది అన్నదానాలకు, శుభపుణ్యకార్యాలకు పేరుపొందిన వంశం. వారి వంశంలో మొట్ట మొదటినుంచీ ఒక్కడే ఒక్క మొగపిల్లవాడు పుట్టడం సంప్రదాయసిద్ధంగా వస్తూంది. వారి కులదైవం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి. పుట్టినవాళ్ళందరూ సుబ్రహ్మణ్యేశ్వరుని వరప్రసాదమేనని వారి నమ్మకం. వాళ్ళ పేర్లుకూడా ఆ దేవుడివే.

అనసూయ భర్త పేరు నాగేశం. వివాహానికి పూర్వమే అతని తండ్రి గతించాడు. అప్పటికి వాళ్ళకు దాదాపు 50 వేల రూపాయల ఆస్తివుండేది. అనసూయ కాపరానికొచ్చినప్పటినుండి నాగేశానికి బాగా కలిసివచ్చింది. వరుసగా మూడేళ్ళపాటు ఆప్రాంతాల్లో మంచి వర్షాలు పడటం, పంటలు బాగా పండటం, కరువుప్రాంతాలకు రవాణా చేసి బాగా సంపాదించటం. తత్ఫలితంగా పది పన్నెండెకరాల బీడు, పశువులు తోటలు కొనడం జరిగాయి. ఇదంతా అనసూయ యింట్లోకి అడుగుపెట్టడంతో వచ్చిపడిన అదృష్టమని

సంతోషించి భార్యను బంగారంలో ముంచి తేల్చాడు నాగేశం. ఆమెను చూస్తే ఒంటిమీది బంగారువల్ల ఆమెకు అందం వచ్చిందా, ఆమె ఒంటిమీద వుండటంచేత బంగారుకు అందమొచ్చిందా అన్న సందేహం ప్రతివాళ్ళకూ కలుగుతూండేది. అత్తగారు కూడా అనసూయను అబ్బరంగా చూసుకునేది. అనసూయలాంటి అందాల భరిణ తనయింటికొచ్చినందుకు ఆమె ఎంతో ఆనందించింది. మరీ కొత్తలో అయితే కోడలికి నాలుగైదురకాల దిష్టి తీస్తూండేది ప్రతిరోజూ. వంశాచారానికి మచ్చ లేకుండా అనసూయకూడా యిష్టంవచ్చినట్లు దాన ధర్మాలు చేస్తూండేది. తన సుగుణాలతో భర్తను అయస్కాంతంలాగా ఆకర్షించింది. సంసారసుఖంలో అతన్ని ముంచి తేల్చింది. క్షణమైనా అనసూయను వదిలి పెట్టి వుండటానికి విచారించేవాడు నాగేశం. ఏ పనిమీదైనా బస్తీకి వెళ్తే ఏకో వీలుచేసుకొనో, పని ముగించుకొనో సాయంత్రానికింటికి తిరిగివచ్చేవాడు.

ఓసారి తల్లికేదో జబ్బుచేస్తే బస్తీకెళ్ళి యింగ్లీషు డాక్టరును పిల్చుకొచ్చి వైద్యం ప్రారంభించాడు. ఇంచుమించు వారానికి నాలుగుసార్లైనా తప్పనిసరిగా అతడు బస్తీకి వెళ్ళవలసివచ్చేది. ఓసారి తల్లికి జబ్బు ఎక్కువచేస్తే తక్షణం డాక్టరు దగ్గరికి వెళ్ళవలసవచ్చింది. తనే వెళ్ళాడు. సరాసరి డాక్టరు గారింటికి వెళ్తే మందు యివ్వడానికి సూర్యకాంతం యింటికి వెళ్ళాడని, వంటవాడు చెప్పాడు. అక్కడక్కడా విచారించగా సూర్యకాంతం ఆ వూళ్ళో ఒక గొప్పవేశ్యని తెలిసిందతనికి. విధిలేక ఆ వేశ్య యింటికే వెళ్ళాడు నాగేశం. వెళ్ళగానే అతనికి సూర్యకాంతం ఎదురైంది. నాగేశానికి చాలా మర్యాదచేసి అతనెందుకొచ్చాడో తెలుసుకొని, అతని అవస్థను చూచి విచారం వలిబుచ్చింది. అతని చేతిలో మెరిసే రాళ్ళఉంగరాలు, బంగారు గుండీలు, చేతి గడియారం, దాని బంగారు గొలుసు, మనిషి కట్టు, బొట్టు దర్జా అన్నీ గమనిస్తూ డాక్టరు గారు నిద్రమేలుకునేవరకు అతనితో మాట్లాడింది. ఆ కాసేపు నాగేశం కొత్తహాయి ననుభవించాడు. డాక్టరుగారు మేలుకోగానే యిద్దరూ వూరికెళ్ళారు.

*　　*　　*

రెండువారాల లోపుగానే నాగేశం తల్లికి జబ్బు జాస్తయింది. మళ్ళీ బస్తీకి పరుగెత్తాడు నాగేశం. ఈమాటు సరాసరి సూర్యకాంతం యింటికే వెళ్ళాడు. నాలుగైదు రోజులనుండీ తనకు డాక్టరుగారు కనబడటమే లేదని సూర్యకాంతం జవాబిచ్చింది. ఆ జవాబు విననేసరికి నాగేశానికి




# గుడినుంచి

చిత్రకారుడు:—శ్రీ ఎం. వి. రామశర్మ (మద్రాసు)

కళ్ళనీళ్ళు వచ్చాయి. అతన్ని కూర్చోబెట్టి కాసేపు మాట్లాడింది సూర్యకాంతం. అతని పుట్టుపూర్వోత్తరాలన్నీ తెలుసుకుంది...ఇలా మాట్లాడుతూండగా తటాలున తాను వచ్చినపని జ్ఞాపకానికొచ్చి సూర్యకాంతందగ్గర శెలవు పుచ్చుకొని బైట

# పరిష్కారం

"ఎవరు నువ్వు?" అని అడిగాడు పిచ్చిఆస్పత్రిలో చాలా కాలంగా వుంటున్న వాడు, క్రొత్తగా వచ్చిన ఆస్పత్రి అధికారిని పట్టుకొని.

"ఏం? ఎందుకూ? నేను యీ ఆస్పత్రికి సూపరింటెండెంటును."

పిచ్చివాడు భొళ్లుమని నవ్వి నవ్వి, నవ్వు ఆపుకోలేక క్రిందపడి దొర్లి, ఎప్పటికో శాన్తమాయించుకొని "ఈ ఆస్పత్రిలోకి రాక ముందు నేనూ ఈలాగే భారత ప్రధానిని అనుకొంటూ వుండేవాడినిలే!" అన్నాడు.

పడ్డాడు నాగేశం. అప్పుడే మరొక డాక్టరు దగ్గరికెళ్ళి, కోరిన ఫీజు ముందుగానే చెల్లించి ఆయన్ని వూరికి పిల్చుకెళ్ళాడు.

కాని యింజెక్షనులిచ్చి ఆ డాక్టరు బస్తీ చేరకమునుపే నాగేశం తల్లి కన్నుమూసింది.

*　　*　　*

తల్లి చావు నాగేశంలో గొప్పమార్పు తెచ్చింది. ఇన్నాళ్ళూ అనసూయమీద "పురుషుడి ప్రేమ" మాత్రమే అతనికుండేది. అనసూయను అలంకరించడం, చూచి సంతోషించడం, సరసాలాడడం కోరిన నగలు, కోరిన వస్త్రాలు కొని పెట్టడం...ఈ హద్దుల్లో వుండేది అతని ప్రేమ. ఇప్పుడతనికి ఒంటరితనం జాస్తయింది. తల్లిలేని చిన్నపాపలాగా అతడి హృదయం తల్లడిల్లిపోసాగింది. అనసూయ సూక్ష్మబుద్ధి భర్త బాధను అర్థంచేసుకొని అతనిలో ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని ప్రతిష్ఠచేసింది. ఒక్కమాటలో చెప్పవలసివస్తే నాగేశాన్ని 'పురుషుడు'గా మార్చేసింది అనసూయ.

ఆ ఏడుకూడా పంటలు బాగాపండేయి. రైతులందరికి పుష్కలంగా ధాన్యం లభించింది. రైతులనడకల్లో మాటల్లోగర్వం పుట్టిపడుతూంది. మాట్లాడితే మీసం మీదకి చెయ్యిపోతూంది ప్రతివాడికి. అందరు సంక్రాంతి పండుగ మహావైభవంగా చేసుకున్నారు. పొలాల్లో తాటిచెట్టు ప్రమాణంగా ఎండు గడ్డివాములు లేచాయి. ఊరంతా ఆనందోద్రేకాలతో పొంగిపోతూంది. సంక్రాంతికి పొంగళ్లు పెట్టుకున్నారు. పశువుల పండుగ బహు చక్కగా చేసుకున్నారు. ఊళ్ళో ఆవులన్నీ మహాలక్ష్మి అవతారం దాల్చాయి ఆనాడు. ఇక కోళ్ళ పందేలకు, మేకపోతుల పందేలకు, విధివిరామం లేదు. సంవత్సరం పొడుగునా కష్టించి, ఫలితమందుకొని పల్లీయులందరు విశ్రాంతి తీసుకుంటున్నారు. విశ్రాంతికి తోడుగా వినోదం కల్పించడానికి గంగెద్దు మేళాలు, వీధిభాగవతాలు, పగటివేషాలు, భామవేషాలు, తోలుబొమ్మలాటలు, ఊళ్ళోకి ప్రవేశించాయి.

చిన్నగా శివరాత్రి సమీపించింది. ఏటా శివుడి తిరునాళ్ళ జరపడం గ్రామాచారం. ఈ సంవత్సరం మంచి పంటలు పండటం చేత తిరునాళ్ళ మరికాస్త వేడుగ్గా చెయ్యాలని గ్రామస్థులందరు పట్టుబట్టారు. నాగేశం అందర్నీ బాగా ప్రోత్సహించాడు.

నలుగురుచేతులు కలిపితే ఏకార్యం జయప్రదంగా జరగదు?...తిరునాళ్ళ మహావైభవోపేతంగా జరిగింది. పక్క పల్లెల నుంచి వేనకు వేలుగా జనం వచ్చారు. అంగళ్ళు, రంగుల రాటాలు, హరికథలు, ఉత్సవాలు, భోగం మేళాలు,...సృష్టిలోని ఆనంద మంతా ఆ తిరునాళ్లలోనే మూర్తీభవించింది. బస్తీనుంచి మంచి నాట్యగత్తెను పిల్చుకొచ్చారు. నాట్యగత్తెను చూచేవరకు ఆమె సూర్యకాంతమన్న సంగతి నాగేశానికి తెలీదు.

నాగేశాన్ని సూర్యకాంతం గుర్తించినప్పటినుండి కలుగచేసుకొని అతనితో మాట్లాడటం, అతన్ని నవ్వించడం, వగలుపడటం మొదలెట్టింది. ఆ సంతోషకరమైన వాతావరణం సూర్యకాంతం చేసే నటన, నాగేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. చివర రోజు రాత్రి దేవాలయంలో భరతనాట్యం ఏర్పాటుచేశారు. సూర్యకాంతం, అలంకరణలోగాని నటనలోగాని తన చాతుర్యమంతా ప్రదర్శిస్తూంది. సభికులంతా సూర్యకాంతాన్నిచూచిమంత్రముగ్ధులైపొయ్యారు. నాట్యం చేస్తూనే ఎదురుగా దగ్గరలోవుండే నాగేశాన్ని చూచి లేతనవ్వు నవ్వుతూ రెండుమూడుమాట్లు సైగచేసింది సూర్యకాంతం...నాగేశం నరాలలో ఒక అపూర్వమైన జీవశక్తి ప్రవహించింది ..వర్ణనాతీతమైన అనుభూతిని పొందాడు..మనస్సులో. తీవ్రమైన ఆలోచన, అంతులేని ఆందోళన ప్రారంభమైనాయి.

మరునాడుదయాన, వూరి పెద్దగాబట్టి నాగేశాని దగ్గరికొచ్చింది సూర్యకాంతం. ఊరి పెద్దలందరు శక్తికొద్దీ సత్కరించి పంపుతారు ఆనాడు.

"తమరు నామీద చూపిన దయకు పదివేల జన్మాలవరకు మీకు ఋణపడిపొయ్యాను" అన్నది సూర్యకాంతం నాగేశానికి నమస్కరిస్తూ. "దేనికి" అన్నాడు నాగేశం రుద్ధకంఠంతో. సూర్యకాంతాన్ని చూస్తూంటే అతని గుండెల్లో దడ జాస్తయింది.

"నా భరతనాట్యాన్నింతగా అభిమానిస్తున్నందుకు...అన్నిటికన్నా తమ పరిచయమే నాకు పదివేలు." అన్నది చిరునవ్వుతో పైట సవరించుకుంటూ.

తాంబూలంలో పది రూపాయలు పెట్టి యివ్వబొయ్యాడు నాగేశం.

"తమరి అభిమానం, స్నేహం కావాలిగాని..."ముద్దుగా పలికింది.

"పరవాలేదులే" అంటూ నాగేశం బలవంతంగా తాంబూలం యివ్వబొయ్యాడు. సూర్యకాంతం తన చేత్తో నాగేశం చేతిని మెల్లగా తోసింది.

"మీరు చూపే అభిమానమే చాలు" అంటూ ఒట్టి తాంబూలం మాత్రం స్వీకరించింది. మళ్ళీ చేతులు తాకించింది... ఆమె తీక్షణమైనచూపులు, మనోహరమైన ముద్దుమాటలు, అతని హృదయాన్ని చలింపచేశాయి.

"నమస్కారం" అంటూ ఓరగాచూస్తూ వయ్యారంగా నడిచి వెళ్లింది సూర్యకాంతం. నాగేశం మనస్సు ఆమెననుసరించింది.

అనసూయ జీవిత మధుపాత్ర విషబిందుమిళితమైంది.

*　　*　　*

నాగేశానికిప్పుడు వేశ్యాగృహమే స్వర్గం. ఆవేశ్య అతని ఆరాధ్య దేవత. అతడు ఆమె నీడ! వేశ్యాబాహుబంధనమే అతని మోక్షసామ్రాజ్యం. ఆమె పెదవులే అతని అమృతపాత్ర! జీవితమనగా యిదేనని, పదివేల జన్మలెత్తినా లభ్యమయ్యేదికాదని, క్షణమైనా వృధా పోనివ్వకుండా అనుభవిస్తున్నాడు నాగేశం. పల్లెల అలవాట్లన్నిపోయి నాగేశానికి బస్తీల నాగరికతంతా అలవడింది. పల్లెటూళ్ళన్నీ అతని దృష్టిలో యమలోకాలు! పల్లీయులందరు శిలాయుగపు మనుష్యులు!!

భర్త హృదయపరివర్తనకోసం అన

సూయ చెయ్యని పనిలేదు. వెయ్యి దేవుళ్లకు మ్రొక్కుకున్నా, ఒక్కరూ ఆమెను కన్నెత్తి చూడలేదు. కులదైవమైన సుబ్రహ్మణ్యేశ్వరుడికి మ్రొక్కుకుంది. వ్రతాలు జపాలు పూజలు చేయించింది. గ్రామదేవత మహాంకాళమ్మకు కుంకుమపూజ చేయించింది. కొత్తవస్త్రాలిచ్చింది. గ్రామస్థుల బలవంతాన గ్రామదేవతకు మేకపోతును బలియిప్పించింది! భూతవైద్యాలు చేయించింది. యంత్రాలు కట్టించుకుంది...ఇవన్నీ చేసి విసిగి వేసారి, వగచి వగచి అనసూయ హృదయం శిల అయిపోయింది...తన జీవితమంతా యికమీదటొక చీకటిబాట! భర్త కోసం, తాపత్రయపడటం మానుకుంది. మనసులోని మమకారాలన్నిటినీ అణగద్రొక్కింది. కష్టము, సుఖము, సంతోషము దుఃఖము అన్నీ ఒక్కటేనన్న సమభావం తనలో పెంపొందచేసుకోసాగింది. ఈ జీవితంమీద ఆమెకు రోతపుట్టింది. లక్ష్మి ప్రసన్నమయ్యే కొద్దీ వ్యక్తిలో దయ దాక్షిణ్యం ప్రేమ, కృతజ్ఞత మొదలైన మానవ లక్షణాలన్నీ నశిస్తాయని పెద్దలు చెప్పే మహావాక్యాలు తన భర్త జీవితంలో సార్థకమైనట్లు ఆమె తెలుసుకుంది. మహత్కార్యాలు సాధించడానికవసరమైన ధనమే మానవులను అవినీతిపరులుగాను రాక్షసులుగాను మార్చడానికుపయోగపడుతున్నందుకామె కాశ్చర్యం కలిగింది...నాగేశం ఆదర్శప్రాయుడైన పురుషుడనుకున్నదేగాని స్త్రీ శరీరాన్ని పూజించే మామూలు మనిషి అనుకోలేదు.

తాను ధనవంతుల యింటి కోడలైనందుకిప్పుడు చింతిస్తోంది అనసూయ. ఏ బీద యింటికోడలో అయివుంటే భర్తచేతిలో యింతటి తిరస్కారము, ఘోరాపచారము జరిగుండేదికాదని ఆమెకు తోచింది... లక్ష్మి ఎంత అస్థిరమైనదో, వెన్నెల ఎట్లా అస్థిరమైనదో, సంసారంలో సుఖంకూడా అంతటి అస్థిరమేననుకుంది ..ఏదో మొండి ధైర్యం ప్రవేశించింది ఆమె హృదయంలో. ఒక యంత్రం పనిచేసినట్లుంది ఆమె జీవితం.

నాగేశం సరిగా యింటికి రావడంలేదు. వచ్చినా ఏదో పొడిమాటలు నాలుగు మాట్లాడేవాడు. "నీకంటే నాకింక దిక్కెవరు అనసూయా!" అని తల్లిపోయిన కొత్తలో తనను కౌగలించుకొని కన్నీళ్ళు కారుస్తూ నాగేశం పలికిన పలుకులు అనసూయ మరచిపోలేదు. అతన్ని చూచినప్పుడల్లా ఆమాటలు చెవుల్లో మారుమ్రోగుతూంటాయి ... భర్త ప్రశ్నలకు మౌనంగానే సమాధానమిస్తుందిప్పుడు...అతడు యింటికెందుకొచ్చేదీ తనకు తెలుసు. వచ్చీ రావడంతోటే యినప్పెట్టెతాళాలు తానే అతని కందిస్తుంది...అవును...తన మీదే అతనికి రోతపుట్టినప్పుడు అతని డబ్బు మీద మమకారం తనకెందుకు? తనకు అతడు ముఖ్యంకాని, అతని డబ్బుకాదు. అతడు తనవాడు కానప్పుడు అతని డబ్బుతో తనకేంపని?...అసలీ పాపిష్టి డబ్బు నాశనం కావడమే మంచిది...ఎన్ని మోసాలుచేసి, ఎందరి నోళ్ళు కొట్టి, ఎంత పాపం ఒడికట్టుకొనకపోతే యీ ఆస్తి యిలా చేరుతుంది. ఆస్తి ఎక్కువ చేసుకుంటూ అదృష్టమని, గొప్ప యోగమని, ముచ్చటైన మాటలతో ఆత్మవంచన చేసుకుంటూ, మాట్లాడుతూంటారు తెలిసిన పెద్దలు కూడా!



# కుటీరం

నాగేశం మునసబు గిరిని సక్రమంగా చెయ్యడంలేదని, అతని ప్రవర్తన నీతిబాహ్యమైనదని ప్రభుత్వం అతని వుద్యోగాన్ని వూడబెరికింది. అందుకు భార్యాభర్తలిద్దరు సంతోషించారు. మరి కాస్త స్వేచ్ఛదొరికినందుకు భర్త, నీతిదూరులకు, బాధ్యతగల ఉద్యోగాలుండకూడదని, తన భర్తకి ఉద్యోగం పోవడమే మంచిదని భార్య చాలా సంతోషించారు.

ఒకనాడు సూర్యకాంతంయింట్లోవుండగానే నాగేశానికి చలి జ్వరం వచ్చింది. ఎందుకైనా మంచిదని ఒక బండిమీద నాగేశాన్ని యింటికి పంపించింది సూర్యకాంతం. వచ్చిన వారం రోజుల్లో జ్వరం నయమైంది. కాస్త ఓపిక రాగానే ప్రియురాలి దర్శనానికి బైలుదేరాడు నాగేశం. చిక్కిపోయిన నాగేశాన్ని చూచి సూర్యకాంతం నవ్వింది.

"రోగిష్టి వాళ్లకు వేశ్యలతో ఏం పని?

"నాకేం రోగం?...ఏదో నాలుగు రోజులు జ్వరంవచ్చింది......అంతేనా?" అంటూ తనకు చాలా బలం వుందనడానికి రుజువుగా కుర్చీ లాగి దాంటో కూర్చున్నాడు నాగేశం.

"మదించిన ఆబోతులనీ కాళ్లచుట్టూ తిరిగిపోతూంటే ఎత్తుబడిన ఎద్దులు దేనికి?" అన్నది సూర్యకాంతం మూతి విరుపులతో. నాగేశం మొహం మాడిపోయింది. ఆశాభంగం అతన్ని క్రుంగదీసింది. మళ్ళీ జ్వరం తిరగబెట్టి నెలరోజులు నానాబాధలు పెట్టింది. ఆ బాధలతో నే నాగేశం స్వర్గస్థుడైనాడు.

* * *

లోకానికి వెరచిగాని, తృప్తిపరచడానికిగాని అనసూయ లేని దుఃఖాన్ని నటించ




# పరిష్కారం

లేదు. వచ్చిన దుఃఖాన్ని ప్రదర్శించుకో లేదు...భర్తపోతే కాసిని కన్నీళ్ళయినా రాలేదని వూళ్ళో అమ్మలక్కలందరు ఆమె నాక్షేపించారు...భర్త వేశ్యాలోలుడైనప్పుడే తన జీవితానికి వైధవ్యానికి తేడా ఏమీ లేదనే భావించుకొని బతుకుతూంది అనసూయ...

మధ్యాహ్నం అమ్మవచ్చి అన్నానికి లేచేవరకు అనసూయకు మెలుకువరాలేదు. "నలుగురు మొహాన కొట్టరటే యిట్లా నిద్రపోతే?" అన్నదా తల్లి.

"దేముడే నా మొహాన కొట్టాడు...ఇంక నలుగురు కొట్టేదేమిటి?" అని జవాబిచ్చింది అనసూయ.

తన అన్నలిద్దరు తన భర్త ఆస్తికోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తన కర్థమైంది. తనచెల్లెలు తన సొమ్ము నాశిస్తూంది. ఇంకా ఎందరు ఏఏవస్తువులకోసం ఆశ పడుతున్నారో ఆమెకు తెలీదు. భర్తవైపు బంధువుల్లో 20 ఏళ్ళకుర్రవాడొకడొచ్చాడు. అతడు పట్నవాసపు నాగరికతకు ప్రతిబింబమనే చెప్పవచ్చు. తనకేసి అతడెందుకో జాలిగా చూస్తున్నాడు... ఈ గుంపులో అతడికే తనమీద కాస్తజాలి కలిగినట్లుంది.... తనకు వినిపించేటట్లుగా అతడెవరితోనో అంటున్నాడు. "ఆ అమ్మాయి జీవితం నాశనమైపోకుండా మళ్లీ పెళ్లి చెయ్యడం చాలామంచిది" అని.

తన పెళ్ళికి ముందు కొమ్ములు తిరిగిన జోస్యులు తన జాతకం చూచి, మాంగల్యానికేమీ లోటు లేదని, మహారాణిలాగా ఏ కొరవ లేకుండా హాయిగా జీవితం వెళ్ళిపోతుందని ఒట్టుమీద ఒట్టువేసి చెప్పారు... తన 22 ఏళ్ళ జీవితంలో జరిగినదంతా చూస్తూ చూస్తూ మళ్ళీ పెళ్లి చేసుకోడమా?... దేనికి ఆ పెళ్ళి?...ఇంకొకరికి తన శరీరాన్ని అప్పగించడానికా?...మరొకడి చేత తిరస్కరింపబడటానికా?...మరొకరి దాసి కావడానికా?......తనలో తాను నవ్వుకుంది.

ఇవన్నీ యిట్లావుండగా తన తండ్రి ద్వారా పెద్దన్నయ్య కొడుకును దత్తు చేసుకోమని ఒకరాయబారం వచ్చింది...చూడబోతే తన బంధువులంతా తోడేళ్ళలాగా తనను పీక్కుతినాలని చూస్తున్నారు. డబ్బుదగ్గర తల్లితోడు, మిత్రుడు, శత్రువు.. అందరిదీ ఒకటేదృష్టి.... ఇలాగే ఆలోచిస్తూ వసారాలో కూర్చొనుంది అనసూయ. ఇంతలో సాయంకాలమైంది. ఆవుదూడలు

'అంబా' అంటూ కేకలెయ్యటం మొదలెట్టాయి. ఊరంతా మేక పిల్లలు గొర్రె పిల్లలు తల్లులకోసం అరచే అరుపులతో నిండిపోయింది. సూర్యోదయంతో పొలాని కెళ్ళిన రైతులు అస్తమానమయ్యేసరికి చెడుపుకట్ట విడుగా యింటికొస్తున్నారు. వాళ్ళనీడలు పొడుగ్గా తాటిచెట్లమీద కదులుతున్నాయి ఆకాశంలో మబ్బులు, గులాబీ రంగుతో మెరుస్తున్నాయి. సంధ్యాకాలపు టరుణకాంతులు ప్రకృతికాంత సహజకాంతులను దేదీప్యమానంగా వెలుగొందునట్లు చేస్తున్నాయి. దొడ్లో చింతచెట్టుమీద పక్షుల కలకలం క్రమంగా ఒక రొద క్రిందికి మారుతూంది. వరిచేలల్లో గనిమలమీద నిల్చొని పొలాల్లో పనిచేసేవాళ్లను దీర్ఘస్వరంతో పిలుస్తున్నారు కొందరు. ఆకాశంలో ఎర్రని మబ్బుతెరలని చూస్తూంది అనసూయ.

నెమ్మదిగా సంధ్యాకాలం, అంధకారంలో మిళితమైపోతూంది. దూడలకోసం ఆవులు గబగబా పరుగెత్తుతున్నాయి. మెడలో గంటలు మోగించుకుంటూ ఠీవిగా నడిచివస్తున్నాయి వృషభ సమూహాలు. తమ పిలుపులకు తల్లులు జవాబు లివ్వగానే ఆవుదూడల్లో ఉత్సాహం ఉరకలు వెయ్యసాగింది. ఉచ్చులు తెంపుకుని తల్లులదగ్గరికి పరుగెత్తడానికి భగీరథప్రయత్నాలు చేస్తున్నాయి దూడలు. కాని యింటికివచ్చిన ఆవులని దూరంగా కట్టేశాడు పనివాడు... ఇదంతా చూస్తూంటే అనసూయ హృదయం ద్రవించింది.

గాలి ఆడటంలేదు. గుడిసెల పైకప్పులోనుంచి మత్తుగా వుంగరాలు చుట్టుకుంటూ పైకిలేస్తూంది పొగ. దూడల అరుపు లణిగాయి. పక్షుల కలకలం తగ్గుస్థాయిలోకి వచ్చింది. ఊరంతా మాటుమణుగుతూంది. అనసూయ మనస్సును విషాద తిమిస్సులావరించాయి. తన భావిని గురించి ఆలోచించేకొద్దీ ఆమెతల చెడిపోతూంది. ఇంతలో అనసూయ తల్లి వచ్చి......

"అనసూయా నీ ప్రారబ్ధం కొద్దీ యిట్లా జరిగింది...ఇంక మేము తప్పితే నీ గొంతులో కాసిని గంగపోసే దిక్కెవరమ్మా... ఎప్పటికైనా మనకు మనమే......మీ అన్నయ్యల స్థితిగతులు నీకు తెలియనివి కావు గదా. వాళ్లందరూ నీమీదే ఆశలు పెట్టుకున్నారు. వాళ్ళసంగతి కాస్త ఆలోచించుతల్లీ......నీ మొగుడిసైతు వాళ్లెవ్వరూ లేరుగదా!...ఉంటే ఆకాస్తభూమి. యిల్లు...నీవాళ్ళకే యిచ్చుకుంటే కలకాలం నీ పేరు చెప్పుకుంటూ ఆ వంశం పైకి వస్తుంది......"

అని చెప్పుకుంటూ పోతూంది. అనసూయ చెవులు వింటున్న వేగాని మనసు వినడంలేదు......ఎంతసేపటికీ ఆమె లేచి వెళ్లదే. అసలే మానసిక వ్యథతో బాధ పడుతూంటే యీ కొంప వీటి చేంతాడు ఉపన్యాసాలు దేనికి?...తన ఆస్తి ఎంత వుందో, దాన్ని ఏంచెయ్యాలో తన భావి జీవిత మేమిటో...యీ విషయాలమీదికి ఆమె మనస్సు పోవడంలేదు. అనసూయకు కోపము, విసుగు ఒక్కసారి పైకి వచ్చాయి అప్రయత్నంగా.

"సరే నమ్మా, రేపు పొద్దున నలుగురు పెద్దమనుషుల నెదుట పెట్టుకొని తీర్మానం చేద్దాం" అని తటాలున చెప్పేసింది.


* * *

అందరు పడుకున్నారు. ఆవులు, బర్రెలు, మత్తుగా పడుకొని నెమరువేస్తున్నాయి. చీమ చిటుక్కు మన్న శబ్దం కూడా రావడం లేదు. చంద్రోదయమైంది. అనసూయకు తలనొప్పి పుడుతూంది ఆలోచనలతో. అమ్మతో చెప్పేసే మాటలు మనసు కొచ్చాయి. ఈ ఆస్తి నేవిధంగా పరిష్కారం చెయ్యాలో ఆమెకు పాలుపోవడం లేదు. బైట పిండి ఆరబోసినట్లు వెన్నెల కాస్తూంది. అనసూయ తల్లి గురుకలు పెడుతూ నిద్రపోతూంది. అనసూయ దొడ్లోకి వెళ్ళి బావిపక్కన మల్లెచెట్టుదగ్గర నిల్చుంది. అప్పుడప్పుడే మత్తు కలిగించే కమ్మని వాసనలు వెదజల్లుతున్నాయి మల్లెమొగ్గలు. ఆ సువాసనలామె తాపాన్ని కొద్దిగా చల్లార్చాయి. ఆమె మనస్సు కొన్ని సంవత్సరాలవెనక్కి పరుగెత్తింది...

కాపరానికి వచ్చిన కొత్తల్లో ఒకనాటి తెల్లవారుఝామున మెలుకువ రాగా యీ మల్లెచెట్టుదగ్గరికొచ్చింది. అప్పుడు యిలాగే కమ్మని వాసనలు వస్తున్నాయి. వాసనలనుభవిస్తూ కాసేపలాగే నిల్చుంది. వెనకనుంచి పిల్లిలాగా వచ్చి తనను కౌగిలించుకున్నాడు భర్త...అనసూయ కళ్ళు మూతలు పడ్డాయి. క్షణకాలం మేను మరచింది.

ఇంతలో ఒక మూలుగు! ..ఉలిక్కిపడి నాలుగుపక్కల చూచింది. ఎవరు కనుపించలేదు. తాటితోపులో గుడ్లగూబ కూసిన శబ్దం వినిపించింది...మళ్లీ మూలుగు. ఎవరో దుర్భరమైన బాధ ననుభవిస్తున్నారు. చెవియొగ్గి జాగ్రత్తగా విన్నది...ఎవరో ఒక స్త్రీ మూలుగుతూంది. చాలా వికృతంగా వున్నాయి మూల్గులు. ప్రాణం

(52-వ పేజీ చూడండి)




కేశవర్ధని రు 1-4; షాంపూ రు. 1-4 అందరు డీలర్లవద్ద లభిస్తాయి
లేక సౌత్ ఇండియా కెమికల్స్. క్రాస్‌కట్ రోడ్. కోయంబుత్తూరుకు వ్రాయండి.

(25-వ పేజీ తరువాయి)

మీదికి వచ్చినట్లే వుంది!... అనసూయ ఒళ్ళు జల్దరించింది. నిశ్చేష్టితురాలైంది... దొడ్డి కవతల గుడిసెలో ఎవరో ఒక స్త్రీ బాధపడుతూంది.

కుతూహల మెక్కువైంది అనసూయకు. ఎవరో పాపం, తనలాగే బాధపడుతూంది.. తనవాళ్లు ఆ స్త్రీకోసం బాధపడుతున్నారు. ఎక్కడచూచినా ఏదో రకమైన బాధే!... దొడ్డి గోడదాటి గుడిసెదగ్గరికి బైలుదేరింది. కంపలిమొక్కలు, జిల్లేడుచెట్లు, నాగ జెముడు గుట్టలు దాటుకుంటూ వెన్నెల సహాయంతో నడచిపోతూంది. కీమరాళ్ళు ఒకటే రొద పెడుతున్నాయి. నేలమీద పచ్చిగడ్డిలో మినుగురు పురుగులు నక్షత్రాల్లాగా అక్కడక్కడా వెలుగుతున్నాయి.. ఆమె కాలి కేదో మెత్తగా తగిలింది... గజం పొడుగు పాము జరజరా ప్రాకిపోతూంది. వంపులు తిరిగే పాముమీద వెన్నెలపడి నిగనిగలాడుతూంది. అనసూయ ఎగిరి ఒక్క గంతువేసింది... ఉన్నట్లుండి పది పన్నెండు నక్కలు ఒక్కసారికూశాయి వికృతంగా. భయంతో చప్పున ఆగింది అనసూయ...కొద్దిసేపట్లో ధైర్యం తెచ్చుకొని గుడిసెలోకి వెళ్ళింది.

తన వయసులోని స్త్రీయే ప్రసవవేదన పడుతూంది. పాపం, ఆమె బాధ చూడరానిది......ఒకసారి తాను బస్తీకి వెళ్ళినప్పుడు తన బంధువుల్లో ఒకరు కాన్పుల ఆసుపత్రిలో ప్రసవించింది. ఎంత సుఖంగా ప్రసవించింది! ఇంటో వాళ్ళంతా ఆశలువదులుకున్నారు......ఇప్పటికీ ఆ బిడ్డ తల్లి చక్కగా వున్నారు. ప్రతివూళ్లో అలాంటి ఆసుపత్రులుంటే ఆడవాళ్ళు ఎంత సుఖపడిపోతారు!...

అనసూయను చూచి నివ్వెరపొయ్యారు గుడిసెలోని యితరస్త్రీలు. అంత కష్టంలో కూడా అనసూయకు మర్యాద చెయ్యడానికి మరవలేదు వాళ్ళు. తెల్లవార్లు నొప్పులుపడే స్త్రీదగ్గరుండి అనసూయ సహాయం చేసింది. తెల్లగ తెల్లవారే సరికి చక్కని కుర్రవాడు పుట్టాడు.

అనసూయ తల్లి, అన్నలు, చెల్లెలు, ఉత్సాహంతో ఊగిపోతున్నారు. పొద్దుపొడవటమే ఆలస్యం, వూళ్ళోకెళ్ళి కరణాన్ని, మునసబును, బడిపంతులును, పెద్దరైతును, పురోహితుణ్ణి యింటికి పిల్చుకవచ్చారు. అనసూయమ్మ తన భర్త ఆస్తినంతా పుట్టింటివాళ్ళకు రాసియిస్తూందన్న సంగతి వూరంతా ప్రాకింది. పనిలేనివాళ్ళు, పనివున్నవాళ్ళు వందలకొద్దీ వచ్చి మూగారు అనసూయ యింటిచుట్టూ. వాళ్లలో చాలమంది వేపపుల్లలతో పళ్ళు తోముకుంటున్నారు. అనసూయ మామూలుగావచ్చి ఓ మూల కూర్చుంది. ఆమె మొహం చాలా గంభీరంగావుంది. లోలోపల చెలరేగే తుపానుతో బ్రహ్మాండమైన పోరాటం సల్పుతూన్నట్లుంది. అందరు గుడ్లు అప్పచెప్పి ఆమెను చూస్తున్నారు. కొందరి కళ్ళలో నీళ్లు తిరుగుతున్నాయి. స్త్రీలందరూ చీరకొంగులతో కళ్ళు అద్దుకుంటూన్నారు అనసూయను చూస్తూ.

అనసూయ ప్రారంభించింది. "నా భర్త వల్ల నాకు సంక్రమించిన ఆ స్తిలో జీవితపర్యంతం, నా అనుభవానికి పోను మిగత ఆస్తినంతా, అనగా పది ఎకరాల మాగాణి, మాకు రావలసిన, బాకీలు, ఎనిమిది ఎకరాల బీడు, నాసొమ్ము, యితర వెండి, బంగారు, యీ వూళ్ళో ఒక కాన్పుల ఆసుపత్రి కట్టించి, దాని జరుగుబాటుకుగాను నేను నా స్వబుద్ధితో మీ అందరియెదుట వ్రాసి యిస్తున్నాను."

ఆ మాటలన్నీ కాగితంమీద రాశాడు ఆ వూరి కరణం.

టెలిగ్రాం: PRIVARTAN

రిజిస్టర్డు నెం. 5025

# రు. 48,750

## అన్నీ సరియైన 15 బహుమతులకు పంచిపెట్టబడును

### అన్ని బహుమతులు గ్యారంటీ చేయుబడినవి

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 3250 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 800 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 80 లు |
| a, b or a, c సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 20 లు |

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 3 నుండి 18 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగాగాని ఎటు కూడినను మొత్తం 42 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 18-4-53. ఫలితము 29-4-53

ప్రవేశరుసుము: ఒక ఎంట్రికి రు. 1/-; 4 ఎంట్రీలుకు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 5/-రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తము రు. 48,750/-లు మాకు చేరిన అంతాసరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును, కాని గ్యారంటి చేయబడిన బహుమతులు మారవు. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. మేనేజరు తీర్పు ఖాయముగాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి.

గతపోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 2 | 5 | 15 | 16 |
| 17 | 14 | 4 | 3 |
| 12 | 11 | 9 | 6 |
| 7 | 8 | 10 | 13 |

మొత్తం 38

**Maya Distributors (43) Regd, Ch. Chowk, Post Box 73A. Delhi**

అమృతమువంటి

## అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజమ్మకు. ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తినిచ్చి, పటుత్వమును చేకూర్చును. ముఖ్యమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి. 30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడు

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి.